జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 29 డిసెంబర్ 2025
www.prajajyothinews.com


## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సాయి సుదీష శెట్టి ఎంపిక
### -క్రీడాకారిణి సన్మానించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సరళ రెడ్డి దంపతులు

తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన యువ క్రికెట్ క్రీడాకారిణి శెట్టి సాయి సుదీష? తన క్రీడా నైపుణ్యంతో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, బుయ్యని సరళ రెడ్డి లు పేర్కొన్నారు .ఆదివా ఓరం రోజు స్పీడ్ బౌలర్గా తన ఆట తీరుతో జాతీయ

10లో..





## 10 నెలల్లో 15 కోట్లతో ...
# కంటోన్మెంట్ అభివృద్ధి

### ఎంపీ ఈటల రాజేందర్
### కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించాలి: డిమాండ్
### క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి

బోయిన్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలో సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద ఆధ్వర్యంలో కేవలం 10 నెలల వ్యవధిలో 15 కోట్ల రూపాయలతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.శనివారం రాజరాజేశ్వరి గార్డెన్‌లో అభివృద్ధి శీర్షిక పేరుతో కంటోన్మెంట్ ప్రజానీకంతో కలిసి నిర్వహించిన సమావేశంలో



## ఘనంగా నూతన సర్పంచుల సన్మాన సభ



### -సర్పంచ్లను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు
### -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :- హైదరాబాద్ లోని కే ఎల్ సి సి కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఇట్టి సన్మాన సభకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతనంగా



## ప్రకృతి వనం దగ్గర డంపింగ్ యార్డ్ తో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
### - యార్డును మరోచోటికి తరలించాలంటూ గ్రామస్తుల డిమాండ్

వివరాలు 3లో..



## స్మార్ట్‌ఫోన్లకు ప్రజలు దూరంగా ఉండాలని సాయికుమార్ బాబా విజ్ఞప్తి

వివరాలు4లో..

## సిరిగిరిపురం
## గ్రామ ప్రజలకు అండగా ఉంటా
### - బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన
### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



వివరాలు4లో..

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా

**-మదనపల్లి పాత తాండ సర్పంచ్ నీలం మోహన్ నాయక్**

**- సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో సర్పంచ్ పనులు ప్రారంభం**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని మదనపల్లి పాత తాండ సర్పంచ్ నీలం మోహన్ నాయక్ అన్నారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి పాత తండా గ్రామ సర్పంచ్ గా నీలం మోహన్ నాయక్ ఎన్నికల బరిలో నిలిచా ఆ సమయంలో ఎన్నికల ప్రచారంలో మదనపల్లి తాండాల హనుమాన్ దేవాలయం, సేవాలాల్ మహారాజ్ దేవాలయాలకు ప్రహరీ గోడ నిర్మిస్తానని నీలం మోహన్ నాయక్ హామీ ఇచ్చారు.సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన అనంతరం తన సొంత నిధులతో ఆదివారం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హనుమాన్ దేవాలయంకు, సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను మదనపల్లి పాత తాండ సర్పంచ్ నీలం మోహన్ నాయక్ ప్రారంభించారు.ఈ సందరరేగా మాట్లాడుతూ ఎన్నికలు ఇచ్చిన హామీలనే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను అంచలంచలుగా పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ఉన్న ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కొరకు తనకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి పాత తండా వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు సర్పంచులే గుండెకాయలు

**సంక్షేమ ఫలాలు ప్రతీ పేదవాడికి అందాలి**

**సర్పంచుల సన్మానం కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**

**సర్పంచ్ పదవి కాదు- పల్లె బాధ్యత ముఖ్యం**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె ఎల్ ఆర్**



**మహేశ్వరం, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మాన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె ఎల్ ఆర్పాల్గొన్నారు.ఈ సందరరేగా మహేశ్వరం, కందుకూరు మండలాల్లో విజయం సాధించిన 26 మంది సర్పంచులను అభినందించారు. హస్తంపార్టీ నేతల గెలుపునకు కృషి చేసిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కి అభినందనలు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు సహా జిల్లా నేతలు.శంషాబాద్ లో జరిగిన సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు సహా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 10 నెలల్లో 15 కోట్లతో కంటోన్మెంట్ అభివృద్ధి

**ఎంపీ ఈటల రాజేందర్**

**కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించాలి: డిమాండ్**

**క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి**





**బోయిన్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద ఆధ్వర్యంలో కేవలం 10 నెలల వ్యవధిలో 15 కోట్ల రూపాయలతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.శనివారం రాజరాజేశ్వరి గార్డెన్‌లో అభివృద్ధి శీర్షిక పేరుతో కంటోన్మెంట్ ప్రజానీకంతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈటల రాజేందర్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంతంలో అతి తక్కువ కాలంలోనే సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, భూగరే మురుగు కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంతో పరిహారంగా వచ్చిన నిధులను కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి కేటాయించిందని గుర్తు చేశారు.కంటోన్మెంట్ పరిధిలో 303 కోట్ల రూపాయల నిధులతో నాళాలు, భూగరే డ్రైనేజీ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే, ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ కంటోన్మెంట్ బోర్డుకు పాలకవర్గం లేకపోవడం బాధాకరమని పేర్కొంటూ, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు టోపి శంకర్, బానుక మల్లికార్జున్, బీఎన్ శ్రీనివాస్, విజయ్, బానాల శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, రాకేష్ , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగారావుపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇందిరమ్మ చీరలను తీసుకోవడం జరిగింది.గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించి ప్రతి పథకం ప్రయోజనాల కోసం గ్రామాన్ని అభివృద్ధి చేకూరేలా కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.వచ్చే ఐదు సంవత్సరాల్లో పేదల సంక్షేమం కోసం అర్హులకు న్యాయం చేకూర్చేందుకు అంకితభావంతో సేవ చేస్తానని గ్రామ ప్రజల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి విష?వర్ధన్ రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,మాజీ సర్పంచ్‌లు ఎల్లమ్మ తిరుపతయ్య,జినుకుంట్ల శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు బొచ్చుపల్లి లక్ష్మి దేవి,శ్రీజ రాజేష్,టేకురి శివలింగం,వెల్దండ మ్యప్రమోద్,భాగ్య మ్మచెన్నయ్య, జంగయ్య,బొచ్చుపల్లి శేఖర్ గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు

## - ఉప సర్పంచ్ దేశాల శేఖర్

**మహేశ్వరం డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం చిన్న తూప్రా గ్రామంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ ఈ కార్యక్రమంలో మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం అధ్యంతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ప్రజలు పడి వెలిగించిన కన్నె సామి గొల్లూరి వినయ్ భక్తిశ్రద్ధలతో పూజించుకున్న చిన్న తుప్రా అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వామి జంగయ్య గురు స్వామి ప్రవీణ్ గురు స్వామి ప్రశాంత్ గురు స్వామి రఘు రెడ్డి, శ్రీకాంత్ గురు స్వామి,స్వాములు శేఖర్, రాజు, శివ, భాను, తరుణ్, అనిల్, సాయిబాబా, వరప్రసాద్, గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి,ఉప సర్పంచ్ దేశాల శేఖర్, వార్డ్ మెంబర్లు శ్రీకాంత్,రమేష్,గ్రామ పెద్దలు వోల్టా శ్రీనివాస్, స్వామి వాలుదాస్ రాఘవేందర్ చిటికల యాదగిరి, గొల్లపల్లి నవీన్, రాఘవేందర్,ఆర్ రఘుపతి, సందీప్ వోల్టాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి, కావలి చెంద్ర శేఖర్





**షాబాద్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే దినోత్సవ కార్యక్రమం సందరరేగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నూతన సర్పంచులు గుండాల అశోక్,రాజేందర్ రెడ్డి, ఈగ ప్రభాకర్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, కర్రోల్ల శాంతమ్మ యాదయ్య, లావణ్య చెన్నయ్య, పావ ని చెన్నయ్య, తిరుమలాపూర్ సర్పంచ్ మంగమ్మ, సందీప్ గౌడ్ ,ఉప సర్పంచ్ లు రాహుల్ దండు, కే మహేందర్,శశికిరణ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అక్తర్ పాషా, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్లు మహమ్మద్ ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, తమ్మలి రవీందర్ , కేసారం రామ్ రెడ్డి, రవీందర్ యాదవ్, అశ్విని, నరేందర్,పెంటారెడ్డి, రమేష్ ,రషీద్ పటేల్ ,సత్తయ్య, సుభాష్ రెడ్డి, కిషోర్ నాయక్, గౌరీశ్వర్ ముదిరాజ్, రమేష్, రామస్వామి, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 5 వ జాతీయ స్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ పోటీలు




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ) ఖైరతాబాద్ లో 5వ జాతీయ స్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ,కరా?టక, పాండిచేరి, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాలనుండి సుమారు 150 మంది క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, వినాయక కుమార్ అధ్యక్షత వహించగా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం బి కృష? యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నవీన్ చందర్ రాజు,స్థానిక నేత నాగేశ్వరరావు,ప్రొఫెసర్ జగన్మోహన్ సిద్ధ,తాడెం రవి కుమార్,పాల్గొన్నారు.ఈ పోటీలను జాతీయ ట్రెడిషనల్ ఆర్చిరి అసోసియేషన్ సెక్రెటరీ మదన్ కుమార్,కడారి మల్లేష్,ఫిజికల్ డైరెక్టర్ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన వారికి బంగారు,వెండి, కాంస్య పతకాలను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వినాయక కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ చందర్ రాజు,స్థానిక నాయకులు నాగేశ్వరరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

# ప్రకృతి వనం దగ్గర డంపింగ్ యార్డ్ తో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**- యార్డును మరోచోటికి తరలించాలంటూ గ్రామస్తుల డిమాండ్**





**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం సమీపంలోని సాయి లీల వెంచర్ పట్టణ ప్రకృతి వనంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో చెత్త కుప్పలు గుట్టలను తలపిస్తున్నాయి, రోజుల తరబడి చెత్తకుప్పలు ఇక్కడే ఉండడంతో చెత్త కుప్పల నుండి తీవ్ర దుర్గంధం వెదజల్లి ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే బ్రాహ్మణపల్లి, కోహెడ గ్రామాలకు చెందిన ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందరరేగా ఆయన గ్రామ యువతతో కలిసి అక్కడకు చేరుకొని చెత్త కుప్పలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్త కుప్పల నుండి దోమలు వ్యాప్తి చెంది ప్రజలను కుట్టడంతో రోగాల బారిన పడుతున్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ డంపింగ్ యార్డ్ ను మరో చోటికి తరలించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మాజీ డైరెక్టర్ సంపతీశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొండ్రు మల్లేష్,ఒరిగే ఐలయ్య, జెల్ల రాములు, గ్రామస్తులు యువత పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ను తక్షణమే ఇక్కడి నుండి మరో ప్రదేశానికి తరలించాలంటూ నినదించారు.

# బీసీ జన భోజనాలు కార్యక్రమం విజయవంతం

**- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష య్య**

**- జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు**

**- టి చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి**





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఐక్యతే బలం అధికారమే లక్ష్యం కలిసి తిందాం రాజ్యాధికారాన్ని పంచుకుందాం అనే నినాదంతో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ జన భోజనాల కార్యక్రమం అనన్య రిసార్ట్స్, డీ పార్కు సాయి చారి ప్రాంగణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగగా, 130కు పైగా బీసీ కులాలకు చెందిన వేలాది మంది ఒకే వేదికపై ఏకతాటిపై నిలిచి ప్రసంగాలు చేశారు, కలిసి భోజనాలు చేయడం విశేషంగా నిలిచింది.ఈ సందరరేగా ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష?య్య మాట్లాడుతూ,బీసీలకు నాటి నుండి నేటి వరకు జరిగిన అన్యాయాలు, లోటుపాట్లపై విస్తృతంగా వివరించి,రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునే దిశగా బీసీలు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ,"బీసీలు వెనుకబడిన వారు కాదు వెనక్కి నెట్టబడినవారు. ఇకపై మేల్కొని రాజకీయ రంగంలో ముందుండాలిఅని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు మాట్లాడుతూ,ఈ బీసీ జన భోజనాల కార్యక్రమం బీసీల చైతన్యానికి తొలి మెట్టుగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఇది పెద్ద ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ంధువులందరికీ సవ్యంగా భోజన ఏర్పాట్లు చేసి, నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు.కార్యక్రమ నిర్వహణ కమిటీబొమ్మ రఘురాంనేత చామకూర రాకె.వి. గౌడ్ విశ్వనాథుల పుష్పగిరి కొండల్ గౌడ్శ్రీనివాస్ గౌడ్బీసీల ఐక్యత, రాజకీయ చైతన్యానికి ఈ కార్యక్రమం ఒక చారిత్రక అడుగుగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అత్యధిక పాల్గొనడం ఒక విశేషంగా నిలిచిందని అన్నారు

# భారాస అధినేత కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

**- ఈ సందరరేగా కేసీఆర్ కి కృష?డి ప్రతిమను అందజేత**

**- శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై కేసీఆర్ కి వెల్లడి**

**- చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కేసీఆర్**

**- కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ కు కితాబు**

**- భారాస సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మార్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందరరేగా మాజీ సీఎం కేసీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ కృష?డి ప్రతిమను అందజేశారు.చిర్రా రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు బాగుందని సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు.పార్టీ కోసం శ్రమిస్తున్న తీరు పై కితాబు ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో గట్టిగా పోరాడాలని సూచించారు.భవిష్యత్ లోనూ ఇలానే ముందుకు వెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ సూచించారని ఆయన తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు.రానున్న అన్ని ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

# సిరిగిరిపురం గ్రామ ప్రజలకు అండగా ఉంటా

### - బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన
### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి)** సిరిగిరిపురం గ్రామ ప్రజలకు అండగా ఉంటాననిమాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో మహనీయులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ దయ్యాల కృష?వేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందఠరేగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికై గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన ప్రారంభానికి ముందు మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయమని, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే దేశానికి, సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే గారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వాటిపై ప్రశ్నిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై విమర్శలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా భారీ నుంచి అతి భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వ అహంభావాన్ని ప్రజలే దెబ్బతీస్తారని సబితా ఇంద్రారెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు.సిరిగిరిపురం గ్రామస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అభివృద్ధి విషయంలో నిధులు ఎక్కడి నుంచైనా తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు.ఎన్నికలు ఎప్పుడైనా కేసీఆర్ అధ్యక్షతన, తన నాయకత్వాన్ని బలపరచి పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం సర్పంచ్ దయ్యాల కృష?వేణి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగరాణి మహేష్,వార్డు సభ్యులు మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్,చంద్రయ్య, అంబయ్య యాదవ్,మహేశ్వరం సర్పంచ్ నవీన్, ఆనందం, సమీర్, ప్రభాకర్ భారీగా హాజరైన సిరిగిరి పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ సి వి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ ని నియమించిన ... టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా కొంగ వేణుగోపాల్ ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తున్నామని తెలియజేశారు కొంగ వేణుగోపాల్ మాట్లాడుతూ నాకు వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్ , మండల అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సముద్రం శ్రీను, సింగం కృష?, కుంభం నరసింహ, శ్రీరామ్ పాల్గొన్నారు

# యెన్కెపల్లి లో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### - అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగిన యెన్కెపల్లి గ్రామం





**మొయినాబాద్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి )** స్వామియే శరణం అయ్యప్ప అయ్యప్ప శరణం స్వామియే శరణం శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామం మారుమ్రోగింది. ఆదివారం ఉదయం సన్నిధానం స్వామి కృష? గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాముల నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. 18 పడి మెట్లకు పూజలు చేశారు.అనంతరం ఇరుముడులు కట్టుకుని అయ్యప్ప స్వాములు శబరిమలకు బయల్దేరారు. అనంతరం, యెన్కెపల్లి మాజీ ఎంపిటిసి రితీష్ రెడ్డి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సన్నిధానం గురు స్వామి కుమ్మరి కృష? గురుస్వామి, అనంతరెడ్డి గురుస్వామి, నరసింహ ముదిరాజ్ గురు స్వామి, శేఖర్ గౌడ్ స్వామి, వెంకటేష్ స్వామి, ఆంజనేయ స్వామి, మల్లేష్ యాదవ్ స్వామి, మనోజ్ యాదవ్ స్వామి, పరమేష్ యాదవ్ స్వామి, పవన్ యాదవ్ స్వామి, శ్రీకాంత్ గౌడ్ స్వామి, రాజు స్వామి, వడ్డే శ్రీనివాస స్వామి, కుమ్మరి వెంకటేష్ స్వామి, వెంకటేష్ గౌడ్ స్వామి , మహేందర్ స్వామి, ఈ కార్యక్రమంలో భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ సుగుణకు మంత్రి, ఎమ్మెల్యే సన్మానం

### - పార్టీలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి
### - మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
-



### శంషాబాద్ లో నూతన సర్పంచులకు సన్మాన సభ

**యాచారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం శంషాబాద్ కెఎల్సిసి కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోనీ సర్పంచులకు సన్మాన సభ నిర్వహించారు. సన్మాన సభలో భాగంగా సభలో ముఖ్యులుగా పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా మండలంలోని మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తునా ్నరని గ్రామాల్లో అత్యధిక సర్పంచుల గెలుపు ప్రభుత్వ పనితనానికి నిదర్శనంగా నిలుస్తుందని మంత్రి, ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల లబ్దిని అర్హులందరికీ చేకూర్చడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు నమ్మకంతో సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించారని ప్రజల నమ్మకాన్ని నెరవేరుస్తూ నిరంతరం ప్రజలకు అందుబాట ులో ఉండాలని సర్పంచ్ కు సూచించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తద్వారా ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

### - రాఘవేంద్ర కాలనీలో పర్యటించిన
### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి)** దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు.ఈ సందఠరేగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రత్యక్షంగా పరిశీలిం చేందుకు ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్, విద్యుత్ స్తంభాలు, కుక్కల బెడద వంటి సమస్యలు ఉన్నాయని అన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని రాఘవేంద్ర కాలనీవాసులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసో సియేషన్ అధ్యక్షులు పి. సత్యనారాయణ రెడ్డి, జానారెడ్డి, మాజీ కాంటెస్ట్ కార్పొరేటర్ గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి,రవీందర్, ప్రసాద్, శ్రీధర్,మాజీ కార్పొరేటర్ స్వర? గంటి,గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృషా?రెడ్డి, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి మహేంద్ర రెడ్డి, నందినేని నరేందర్ రెడ్డి, కర్రే బల్వంత్, పుట్టగల సంతోష్, చిత్రం సాయి, గీత తదితరులు పాల్గొన్నారు.2

## బీరప్ప ఆలయ నూతన కమిటీకి కె.యం. ప్రతాప్ శుభాకాంక్షలు  శాలువాతో సత్కారం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో, కుత్బుల్లాపూర్ గ్రామంలో గల బీరప్ప ఆలయ నూతన కమిటీ వారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్  మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్  మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన బీరప్ప ఆలయ కమిటీ వారిని అభినందించారు, ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ వారు పాటుపడాలన్నారు, తన వంతు సహాయ సహకారాలు నూతన కమిటీ వారికి ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు బట్ట బాలకృష?, ఆలయ కమిటీ చైర్మన్ బట్ట నరసింహ, గౌరిగే బాలరాజ్,ఆలయ సలహాదారులు నార్ల కంటి పెంటయ్య,నార్ల కంటి దుర్గయ్య, కె.అంజయ్య,నార్కంటి నాగేష్,ఉలీ ేసత్తయ్య, నార్ల కంటి రమేష్. బీరప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, కార్యదర్శి సి.మహేందర్, కోశాధికారి నార్ల కంటి జగదీష్, ఉపాధ్యక్షులు ఉలీ ేవెంకటేష్, నార్లకంటి కుమార్, గౌరిగె నరేష్, యాదగిరి ఎక్కి శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరిగే సాయి, సెల్ వో జి గౌరిగే సత్తయ్య, పెద్ద కురుమ గౌరిగే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి

### - ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు సీనియర్ కౌన్సిల్ గా కొనసాగింపు



**ఖైరతాబాద్,డిసెంబర్28(ప్రజాజ్యోతి) :** పన్ను చట్టాలలో అపార అనుభవం కలిగిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులయ్యారని మీడియా ముఖంగా జారీ చేసిన ఓ ప్రకటన ద్వారా ప్రతినిధులు తెలిపారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు సీనియర్ కౌన్సిల్ గా కొనసాగుతున్న ఆయనను విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెంచ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో 2026 జనవరి 21న బాధ్యతలు స్వీకరించాలని ఆయనకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ పనితీరు మరింత బలోపేతం కానుంది. ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం, పన్ను చట్టాలపై ఉన్న లోతైన అవగాహన రాష్ట్రంలోని జీఎస్టీ వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి దోహదపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు, భాగస్వాములు ధీమా వ్యక్తం చేశారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డికి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాల న్యాయపరమైన అనుభవం ఉంది. ఆయన 1987లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులతో పాటు వివిధ చట్టబద్ధమైన ట్రిబ్యునళ్లలో నిరంతరం ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. పన్ను చట్టాలపై ఆయనకు ఉన్న అపారమైన జ్ఞానం, సంక్లిష్టమైన కేసులలో ఆయన ప్రదర్శించే వాదనల ద్వారా మంచి గుర్తింపు పొందారన్నారు. ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 1993 నుండి 2004 వరకు స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా విశేష సేవలు అందించారు. ఆ సమయంలో ప్రభుత్వం తరపున పలు కీలక కేసులలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన వృత్తిపరమైన నైపుణ్యం, న్యాయ రంగానికి అందించిన సహకారాన్ని గుర్తించిన తెలంగాణ హైకోర్టు, 2022లో ఆయనను 'సీనియర్ కౌన్సిల్'గా నియమించిందన్నారు. ట్రిబ్యునల్ మెంబర్‌గా నియమితులు కాకముందు వరకు ఆయన సీనియర్ అడ్వకేట్‌గా, ముఖ్యంగా పన్ను వ్యవహారాలలో విజయవంతమైన ప్రాక్టీస్ కొనసాగించారన్నారు.

## శుభోదయ కాలనీ అధ్యక్షుడిగా దొమ్మాటి గోపాల్ ఘనవిజయం

### -  కోశాధికారిగా పున్న శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డులో గల శుభోదయ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలను ఆదివారం ఎలక్షన్ కమిటీ సభ్యులుగా పగడాల నరసింహ,కట్కూరి బాలకృష?, సుమన్ రెడ్డి పర్యవేక్షణలో,శుభోదయ కాలనీ తాజా మాజీ అధ్యక్షులు ఇట్టగోని నరసింహ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. కాలనీ అధ్యక్షుడు ఎన్నికల బరిలో నిరుడు సత్యనారాయణ,దొమ్మాటి గోపాల్ నిలిచారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలింగ్ లో మొత్తం 203 ఓట్లు పోలవగా దొమ్మాటి గోపాల్ కు 112 ఓట్లు,నిరుడు సత్యనారాయణకు 86 ఓట్లు వచ్చాయి.మరో ఐదు ఓట్లు చెల్లుబాటు కాలేదు.నిరుడు సత్యనారాయణ పై 26 ఓట్ల మెజార్టీతో దొమ్మాటి గోపాల్ విజయ దుందుభి మోగించారు.కోశాధికారిగా బరిలో నిలిచిన పున్న శ్రీనివాసులు పోటీలో మరొకరు లేకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయింది.వచ్చే నూతన సంవత్సరం జనవరి 1న నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దొమ్మాటి గోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.శుభోదయ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కాలనీలోని ప్రతి ఒక్కరు తమ సహకారాన్ని అందించాలన్నారు.అనంతరం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పున్న శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను నిజాయితీ నిబద్ధతతో నెరవేరుస్తానన్నారు. శుభోదయ కాలనీ కోశాధికారిగా గెలుపొందిన సందర్భంగా తాను కవాడిపల్లి గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో తన సేవలను శుభోదయ కాలనీ వాసులకు కూడా అందించాలనే లక్ష్యంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి శుభోదయ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీవాసులు ఇలా తమ సహాయ సహకారాలను అందిస్తే మరిన్ని సేవలు అందించేందుకు తనకు ప్రోత్సాహం

## కాంగ్రెస్ పార్టీ సుదీరె ప్రయాణం కేవలం రాజకీయ చరిత్ర కాదు త్యాగాల నుంచి పుట్టిన పార్టీ   ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిరావే వేడుకలు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ గౌడ్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిరావేం 28 డిసెంబర్ 1885లో ఆవిరవేంచింది స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపిస్తూ వేలాది మంది నాయకులు కార్యకర్తలు గాంధీ నెహ్రూ వల్లభాయ్ పటేల్ రాజేంద్రప్రసాద్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి వాళ్లు సంవత్సరాల బడి జైల్లో లో ఉండి ప్రాణాలు బలిజేస్తూ జైలుకెళ్లి దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రధాన పత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు బ్రిటిష్ వారిని తరిమి కొట్టి 1947లో స్వాతంత్రం సాధించిన తర్వాత భారతదేశ మొదటి ప్రధానిగా జహార్ లాల్ నెహ్రూ  ఆధునిక భారత నిర్మాణానికి లౌకిక తత్వ9. శాస్త్రీయ దృక్పథంతో ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేశారు వ్యవసాయ పారిశ్రామిక రంగాన్ని దేశంలో అభివృద్ధి చేయాలని నాగార్జునసాగర్ బాక్ర నగల్ ప్రాజెక్ట్ హీరో  కోసి డాం వంటి నీటి ప్రాజెక్టు నిర్మించి వ్యవసాయాన్ని స్థిరపరిచి భారత ప్రజలకు హారభద్రత ఆహారాన్ని అందించారు ఇందిరాగాంధీ పాలనలో గరీబటావో రోటీకపడా మఖాన్ నినాదంతో నిరుపేదలకు వ్యవసాయ భూములు పంచింది భూసంస్కరణ చట్టం చట్టాన్ని తెచ్చింది బ్యాంకులను జాతీయం బొల్ల పరిశ్రమలు జాతీయం చేసి జాతికి అంకితం చేసింది రవాణా రైల్వే విద్య వైద్య ఆహారం పేదలకు అందాలని జాతీయ ఆహార భద్రత రక్షణ కల్పించింది రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పంచాయతీరాజ్ వ్యవస్థ రాజ్యాంగ హెూదా కల్పించి 73 74 వ సవరణ చేసి గ్రామాభివృద్ధికి పునాది వేసింది ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలిచింది మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆర్టిఐ చట్టాన్ని సామాజిక సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆదాయం కల్పించింది ఎన్నో విద్యాసంస్థలు ఐఐటి అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేసి భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప శాంతి దేశంగా భారతీయుడు గర్వపడే విధంగా నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు భారతదేశాన్ని ప్రపంచంలో గుర్తింపు తెచ్చిందని భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రి పీవీ నరసింహారావు  గాడిలో పెట్టారని అన్నారు గత పది సంవత్సరాల నుండి భారతదేశంలో మతోన్మాదం రెచ్చగొడుతూ బిజెపి మోడీ పరిపాలిస్తూ ప్రాంతీయ పార్టీల ను విఛిన్నం చేయడానికి కుట్ర చేస్తూ ప్రజలపై ప్రజా సమస్యలు గాలికి వదిలి గ్రామీణ ప్రాంత ప్రజలకు పట్టెడు అన్నం దొరికే గ్రామీణ ఉపాధి హామీ పథకం  రద్దు చేసింది భారతదేశంలో నిరంతరం లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ గుండు సూది నుండి విమానం వరకు పరిశ్రమలను వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి దేశాన్ని ముందుకు తీసుకెళ్తూ దేశం కోసం బలిదానమైన రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ చరిత్రను మరువలేమని అన్నారు దేశ ప్రజల కోసం సుదీరంగా నిటారుగా నిలబడి రక్షణ కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అని అన్నారు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా అభిమాని జరుపుకున్నారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ  కాంగ్రెస్ నాయకులు యాదగిరి వెంకట్ మహిళా నాయకులు జై మంగా సులోచన హెచ్ లక్ష్మి జయమ్మ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఘనంగా ఆవిరావే దినోత్సవం జరుపుకున్నారు

## హెచ్ఆర్‌సీఐ రాష్ట్ర ఇన్చార్జిగా అమృతం వీర బాధ్యతలు స్వీకరణ

### - శుభాకాంక్షలు తెలియజేసిన హెచ్ఆర్‌సీఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం గౌడ్

**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** మానవ హక్కుల పరి రక్షణకై హెచ్ఆర్‌సీఐ పనిచేస్తుందని నూతనంగా తెలంగాణ రాష్ట్ర బాధ్యత స్వీకరించిన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు ఇన్చార్జ్ అమృతం వీర అన్నారు.ఆదివారం హైదరాబాదులోని అమీర్ పేట్‌లో హెచ్ఆర్‌సీఐ(హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా) కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులుగా అమృతం వీర బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నిరంతరం మానవ హక్కుల పరిరక్షణకై పనిచేస్తుందని అన్నారు.హ్యూమన్ రైస్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థను చెన్నుపాటి శ్రీకాంత్ ఆదేశాలతో తెలంగాణ ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో మరింత ఉదృతంగా పనిచేసేలా నాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఆయన కొనియాడారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ అమృతం వీరను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా జాయింట్ సెక్రటరీ షఫీ మరియు జాతీయ మానవ హక్కుల మండల సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం**



**మొయినాబాద్: డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**ముఖ్య కార్యకర్తల సమావేశం మొయినాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక సంస్థల ఎన్నికల కొరకు సమావేశం అయ్యారు, ఈ సందఠరేగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నారు, డిసెంబర్ 14 జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మొయినాబాద్ లో మన బిజెపి పార్టీ నాయకులు నలుగురు గెలవడం చాల అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రత్నం తెలిపారు,బూతు కార్యకర్తలు నాయకులు కలిసి గట్టుగా పనిచేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, చిలుకూరు మాజీ సర్పంచ్ గున్నాల గోపాల్ రెడ్డి, పడమటి మోహన్ రెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, రాజు యాదవ్, దర్గా మహేందర్, తూర్పు మాధవరెడ్డి, డప్పు ఆనంద్, లక్ష్మీపతి యాదవ్, మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు,

# స్మార్ట్‌ఫోన్లకు ప్రజలు దూరంగా ఉండాలని సాయికుమార్ బాబా విజ్ఞప్తి

## - పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





**మేడ్చల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**స్మార్ట్ ఫోన్లు బంధుత్వాలను,.ార్యాభర్తలను దూరం చేస్తున్నాయని సాయికుమార్ బాబా అన్నారు. వీలైనంతవ రకు మొబైల్ ఫోన్లకు ప్రజలు దూరంగా ఉండి బంధాలు, వాటి విలువలకు దగ్గర అవ్వాలని బాబా పిలుపునిచ్చారు. ఆదివారం ప్రతి ఏటా నిర్వహించే సర్వ దోష నివారణ మహా యజ్ఞం కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో విజయవంతంగా తెలిపారు. సర్వ దోష నివారణ మహా యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా భక్తులతో చేపట్టారు. సద్గురు శ్రీ శ్రీ శ్రీ సాయి కుమార్ బాబా ఆధ్వర్యంలో సర్వ దోష నివారణ మహా యజ్ఞమును కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఈ యజ్ఞంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం సామూహిక కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా సద్గురు శ్రీ శ్రీ సాయి కుమార్ మాట్లాడుతూ పవిత్రమైన ఈ మానవ జన్మ లో ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ఉంటూ పదిమందికి మేలు చేయాలని సూచించారు. ఇతరులకు హాని చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని లోక సమస్త సుఖినోభవంతు అంటూ ఉద్బోధించారు. లోక కళ్యాణం విశ్వశాంతి కోసం సర్వదోష నివారణ కార్యక్రమాన్ని గత 61 సంవత్సరాల నుండి నిర్వహిస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రక ృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని మానవులు చేస్తున్న తప్పిదాల వల్ల ప్రక ృతి విలయాలు సంభవిస్తున్నాయని, మనుషులలో స్వార్థం పెరిగిపోతుందని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించాలని, అహంకారం విడిచి పెట్టినప్పుడే మానవజన్మకు సార్ధకత ఏర్పడుతుందని తెలిపారు. చెట్లు మాట్లాడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. విచక్షణంగా చెట్లను నరకంటూ పోవడం వల్ల ప్రక ృతి విలయాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. మాంసాహారం తినడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ శాఖాహారిగా మారి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ ల కు బానిసలై తల్లికి కొడుకు భర్త భర్తకు భార్యకు తల్లి కూతురికి భార్యాభర్తకు సంబంధాలు లేకుండా పోతున్నాయని ఎక్కువ సమయం సెల్ ఫోన్ లో గడుపుతూ మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సెల్ ఫోన్లతో ఎంత అవసరమో అంతే వాడుకోవాలి తప్ప దానికి అంకితం కావద్దని సూచించారు. అనంతరం సర్వ దోష నివారణకు కోసం కొబ్బరికాయ కొట్టించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గ ప్రసాద్ స్వామి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చౌదర్పల్లిలో బిజెపిలో చేరిన పలువురు నాయకులు

# చౌదర్పల్లిలో బిజెపిలో చేరిన పలువురు నాయకులు

**యాచారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**: మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో పలువురు నాయకులు బిజెపిలో చేరారు. చౌదర్పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు జరుప్ల విజయ్ నాయక్, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నడికుడి కృష్ణ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ సమక్షంలో 50 మంది బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కొమ్ము రామకృష్ణ, రమణమ్మ, 3వ వార్డు మెంబర్ కొమ్ము వసంత యాదయ్య, కొమ్ము మల్లయ్య, సువర్ణ, కొమ్ము బుచ్చయ్య, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆంబోజి జగదీశ్ యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, శ్రీనాథ్, కొంగరి లింగం, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**సనత్ నగర్,డిసెంబర్28(ప్రజాజ్యోతి) :** సనత్ నగర్ కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 141సంవత్సరాలు చరిత్ర గల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి పార్టీ సముచిత న్యాయం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఒక చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం దేవలపల్లి రవికిరణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట్ డివిజన్ అధ్యక్షులు ఎస్ఎస్ రావు, కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు గోదాస్ ఉమారాణి, గోదాస్ నవీన్ కుమార్, మధు గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో పలువురు నాయకులు బిజెపిలో చేరారు.



యాచారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి): మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో పలువురు నాయకులు బిజెపిలో చేరారు.
చౌదర్పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు జరుప్ల విజయ్ నాయక్, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నడికుడి క ృష? ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ సమక్షంలో 50 మంది బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కొమ్ము రామక ృష?, రమణమ్మ, 3వ వార్డు మెంబర్ కొమ్ము వసంత యాదయ్య, కొమ్ము మల్లయ్య, సువర?, కొమ్ము బుచ్చయ్య, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆంబోజి జగదీశ్ యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, శ్రీనాథ్, కొంగరి లింగం, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కనకాభిషేకాన్ని దక్కించుకున్న మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోగల భరత్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో 35 వ మండల పూజలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పూజల్లో భాగంగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కనకాభిషేకాన్ని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ రూ. 4,05,000/- రూపాయలకు వేలం పాటలో వరుసగా మూడోసారి దక్కించుకున్నారు. ఈ సందఠరేగా తుం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి క ృప కటక్షలతో మూడోసారి స్వామివారి కనకాభిషేకాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

## ఫిలిం ఛాంబర్ లో జరిగిన ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ లో తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఆదివారం నిర్వహించారు. ఈ ఎలక్షన్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు, సినీ నిర్మాత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్, పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి)** జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే దినోత్సవాన్ని పునస్కరించుకొని ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అనేకమంది మహనీయుల త్యాగాలు, సంకల్పాలతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనంతరం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,నాయకులు వంగా లక్ష్మారెడ్డి, బండి జగన్నాథం, గుర్రం బస్వారెడ్డి,ఇర్రి రవీందర్ రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,బాలకృష?,రామిడి శశిధర్ రెడ్డి, ఉద్దె మర్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం కార్యక్రమం

### - ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి విజయం సాధించిన నూతన సర్పంచులకు శంషాబాద లోని కేఎల్‌సీసీ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులు మీదుగా సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లిలో గెలుపొందిన కాసు శ్రీనివాస్ రెడ్డి,పడకల్ గ్రామంలో డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి,చీపునుంతల గ్రామంలో గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న,వీరన్నపల్లి గ్రామంలో కడారి రామకృష? యాదవ్ తదితరులు హాజరై ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం పొందారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ..నూతన సర్పంచ్‌లను అభినందించి గ్రామ అభివృద్ధిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని వారు తెలిపారు.గ్రామాల అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూర్చేలా కృషి చేయాలని ఆయన కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు అన్ని విధాలుగా అండగా ఉండి గ్రామాలను సస్యశ్యామలం చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల వివిధ గ్రామాల సర్పంచులు.వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## దేశానికి దిశ చూపిన పార్టీ.. ప్రజలకు భరోసా ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

**-త్యాగం, సేవ, సెక్యులరిజం, సామాజిక న్యాయం అనే విలువలే కాంగ్రెస్ పార్టీ ఆత్మ**

**-పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్**

**-పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే దినోత్సవం, మాజీ సీఎల్పీ నేత, స్వర్గీయ పీజేఆర్ వర్ధంతి పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు కృష? రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరై కెపిహెచ్బీ  కాలనీ రోడ్ నెం 1 గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఎగురవేసి అనంతరం పీజేఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశంలో ప్రజలందరినీ ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది. భవిష్యత్తు భారతం కాంగ్రెస్ పార్టీదే అని, పార్టీకి పునర్ వైభవం తీసుకువద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రపంచంలో ఒక బలమైన ఆర్థికపరిపుష్టి గల దేశంగా భారత్ ను తీర్చిదిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు చెప్పిందే చేస్తుందని అన్ని వర్గాల ప్రజలకు సమానమైన పాలనా కేవలం కాంగ్రెసుతోనే సాధ్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా పార్టీలకు అతీతంగా సేవలందించిన మహానాయకుడు మాజీ సిఎల్పీ నేత పీజేఆర్. సుధీరకాలంగా పార్టీలకతీతంగా ప్రజలే తన బలం బలగం అంటూ నగరంలో అతిపెద్ద నియోజకవర్గానికీ సుమారు ఐదు సార్లు ప్రాతినిధ్యం వహించి అనేక బస్తీలు కాలనీలు ఏర్పాటు చేసిన మహా నాయకుడు పీజేఆర్ అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో తనకెవరూ సాటి లేరని, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలే తన బలంగా భావిస్తూ వారందరికీ కావాల్సిన నిధులు సరైన సమయంలో తీసుకువచ్చి అభివృద్ధికి అండగా ఉన్నారని, కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా సిఎల్పీ లీడర్ గా ప్రజలకోసం, తెలంగాణ అభివృద్ధి కోసం అసెంబ్లీ లో మాట్లాడి తెలంగాణ ప్రజల్లో బాగా ఆదరణ పొందిన వ్యక్తిగా నిలిచిపోయారని పీజేఆర్ సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పీజేఆర్ ను సూార్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల దేశల్, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గంధం రాజు, సతీష్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, కలికోట బాలరాజ్, కరుణాకర్ నాయుడు, పొన్నం రజిత, స్వరూప గౌడ్, రేష్మా, జ్యోతి, లక్ష్మి అరవింద, పీజేఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .

## గ్రేటర్ పరిధిలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి

**-జీవో 252 ను సవరించాలని విజ్ఞప్తి చేసిన టియుడబ్ల్యూజె - ఐజేయు ప్రతినిధి బృందం**

**- సానుకూలంగా స్పందించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**



**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :** అక్రిడిటేషన్ ల కోసం నూతనంగా విడుదలైన జీవో 252 లో మండలానికి ఒక్క అక్రిడిటేషన్ నిబంధనతో మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు ఆందోళకు గురికావాల్సిన అవసరం లేదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నూతన జీవో లో మండలానికి ఒక్క కార్డు నిబంధన వల్ల గ్రేటర్ పరిధిలో అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని మీడియా అకాడమీ చైర్మన్ ద్రుష్టి కి ఆదివారం తీసుకెళ్లడం జరిగింది. టి యు డబ్ల్యూ జె – ఐజేయు హెచ్ యూ జె, మేడ్చల్, రంగారెడ్డి, జిల్లా ల ప్రతినిధుల బృందం ఈ మేరకు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో కనీసం ముగ్గురు నుంచి నలుగురు విలేకరులు పనిచేస్తున్నారని ఒకటే కార్డు విధానం తో మిగిలిన వారికి నష్టం జరుగుతుందని వివరించారు. గతంలో మాదిరిగ పనిచేస్తూన్న వారికి కార్డులు వచ్చేలా జీవో ను సవరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందుకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. నిజమైన జర్నలిస్టులకు ఇబ్బందులు తలేత్తకుండా చూస్తామని తెలిపారు. తన ద్రుష్టి కి వచ్చిన వాటిని పరిశీలించి ఖచ్చితంగా సవరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెచ్ యు జె అధ్యక్షులు శంకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీమ్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్బావేవ దినోత్సవం

**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవం వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రములో ఆదివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందఠరేగా నాయకులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ,తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీఏనని  అన్నారు.దేశంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు ఎన్నో విప్లవాత్మకమైనటువంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్,ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ డిగ్రీ కృష?,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జనార్ధన్,మండల యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి రాజేందర్,సీనియర్ నాయకులు డేవిడ్,మైసయ్య,తుమ్మ నరసింహ,మీసేవ మల్లేష్,మహేందర్,పోతుగంటి గణేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలి

**- కనుమరుగవుతున్న చరిత్ర కలిగిన రావిరాల గ్రామం పేరు**
**- అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి**
**-రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమానికి సిద్ధమవుతున్న వైనం**
**- రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించేంత వరకు పోరాటం ఆగదు**
**- రావిరాల కు మరో సారి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం**



**మహేశ్వరం,డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి)** రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలని రావిరాల గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఆదివారం నాడు రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు, పెద్దలు ఈరోజు సమావేశాన్ని నిర్వహించారు.సుమారుగా 10,000 ల ఎకరాల రెవెన్యూ గలిగిన మన అతి పెద్ద రావిరాల గ్రామం మన గ్రామానికి తూర్పున ఉన్న కొన్ని గ్రామాలకు సాగునీటిని అందిస్తున్న అతి పెద్ద చెరువు గలిగిన మన రావిరాల గ్రామం ప్రతి మంగళవారం కొన్ని వేల మంది భక్తులకు కొంగు బంగారం అయినటువంటి సూర్యగిరి సూరన్ గుట్ట రేణుక ఎల్లమ్మ తల్లి గలిగినటువంటి రావిరాల గ్రామం ప్రతి పవిత్ర అమావాస్యకి కొన్ని వేల మంది భక్తులతో కిటకిటలాడుతున్న లక్ష్మీనరసింహ స్వామి కొలువుదీరిన మన రావిరాల గ్రామం 365 రోజులు నిత్య హోమములతో పూజలు అందుకుంటున్న మన రాష్ట్రంలోనే లేనటువంటి గాయత్రీ మాత ఆశ్రమం కలిగిన మన రావిరాల గ్రామం ప్రతి ఏటా సుమారుగా రెండు వందల మంది అయ్యప్ప స్వాములతో 41 రోజులు మండల దీక్ష నిర్వహిస్తూ ఏకకాలంలో దీక్ష దారణ, దీక్ష విరమణ జరుపుతూ ఐక్యమత్యాన్ని చాటుకుంటున్న రావిరాల గ్రామం ప్రతి సంక్రాంతికి మన ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ సుమారుగా 2000 ల మందితో ఒకేరోజు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల కబడ్డీ క్రీడా సమ్మేళనాన్ని నిర్వహించుకొని మన గ్రామ గొప్పతనాన్ని చాటుకుంటున్నటువంటి మన రావిరాల గ్రామం రావిరాల గ్రామంలో 5 వార్డులు కలిగి 10,000,ల ఓటు బ్యాంకు ఉన్నటువంటి అతి విశాలమైన మన రావిరాల గ్రామం అలనాడు మన గ్రామంలో నెలకొల్పబడిన సిఫాం కు కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మామిడిపల్లి పేరు పెట్టడం జరిగింది అది కూడా మన గ్రామానికి చెందిన ఒక పెద్ద అవమానం పహాడీశరీఫ్ పోలీస్టేషన్ రెవెన్యూ లో ఉన్నప్పటికి మన రావిరాల పేరు పెట్టకపోవడం విడ్డూరం కాదా అలనాడు మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఆర్ సి ఐ కి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా ఇమారత్ అని పేరు పెట్టి మన రావిరాలకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఫ్యాబ్సిటీకి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మనకు అన్యాయం జరిగింది. మన ప్రాంతంలో ఏర్పడినటువంటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం మన రెవెన్యూలో లేనప్పటికీ దారి మాత్రం మన రెవెన్యూ లో ఉన్నందున మన గ్రామం పేరు పెట్టలేదు చివరకు మన మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్లో కలుపుతున్నప్పుడు కూడా రావిరాల పేరు మీద ఒక వార్డు పెట్టకపోవడం చాలా సిగ్గుచేటు ఇంత కూడా రెవెన్యూ లేనటువంటి తుక్కుగూడ పేరు పెట్టడం ఇమాంగూడ పేరు పెట్టడం మన రావిరాల రాజకీయ నాయకులకు ఇది ఒక చెంపపెట్టు రావిరాల గ్రామంలో ఉన్నటువంటి 5 వార్డులను 1,2,3 వార్డులను తుక్కుగూడ లో 4,5 వార్డులను ఇమామ్ కూడా కలిపారు. అంటే గ్రామాన్ని రెండు ముక్కలుగా చేసి ఒక ముక్క ను తుక్కుగూడలో ఒక ముక్కను ఇమామ్ గూడ కలిపారు. అంటే రావిరాల పేరు గొప్పతనం మన నాయకుల గొప్పతనం ఏంటి అనేది అర్థమవుతుంది పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు యువకులు అందరూ ఐకమత్యంగా అందరూ కలిసి రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించే వరకు పోరాటానికి సిద్ధమవుతున్నారు.



# శ్రీరామ్ నగర్ లో కుక్కకాటు కలకలం

**ఫిర్యాదులు చేసిన పట్టించుకొని జీహెచ్ఎంసి అధికారులు**
**సూరారంలో శునకాల స్వైర విహారం**
**ఐదేళ్ల బాలుడిని గాయపరిచిన వీధి కుక్కలు**
**గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలింపు**
**వీధి కుక్కల సమస్యను పట్టించుకొని సిబ్బంది అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆందోళన**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)** పిల్లల ప్రాణాలతో కుక్కల చెలగాటం.. పట్టించుకొని పాలకుల శునకానందంగా హైదరాబాద్ మహానగరంలో కుక్కల స్వైరవిహారం నిదర్శనంగా నిలుస్తుంది. మహానగరం పురపాలక జోన్లు, డివిజన్ల విభజనలతో రాజకీయ లబ్ధి పొందే చర్యలు తప్ప నగర వాసులను సంరక్షించే చర్యలు ఏ మాత్రం ఎక్కడా కానరావడం లేదు. ఓ వైపు బస్తీలలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, వీధులు పేరుకుపోతున్న చెత్తా చెదారంకు తోడు వీధులలో గుంపులు గుంపులుగా స్వేఛ్ఛాస్వైర విహారం చేస్తున్న శునకానందంగా వీదికుక్కల దాడులతో జనం సతమతమవుతున్నా స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారయంత్రాంగానికి ఏమాత్రం కనువిప్పుకావడం లేదు. కనీసం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన పురపాలక యంత్రాంగం వీధి కుక్కలను కట్టడి చేయాలని వినతులను కూడా పట్టించుకోకుండా వ్యవహరి స్తుండటంతో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పిల్లలు పెద్దలు తేడా లేకుండా కాటు వేసి గాయపరుస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి.ఐదేళ్ల బాలుడిని గాయపరిచిన వీధి కుక్కలుకుత్బుల్లాపూర్ జోన్ సాయిబాబ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో ఆదివారం జై శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ఎల్.కే.జీ. విద్యార్థి ఐదేళ్ల అభిలాష్ అనే బాలుడిపై వీది కుక్కలు దాడి చేసి గాయపరిచిన ఘటన అధికారులు సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. హుటాహుటిన బాలుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంతోనే కుక్కల దాడులుక ుత్బుల్లాపూర్ జోన్ సాయిబాబ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా వీధి కుక్కల సమస్య విపరీతంగా మారింది. వీధులలో బయటకు వెళ్లాలంటేనే జనం భయంతో వణికిపోతున్నామని, కుక్కలను పట్టుకునేందుకు పురపాలక యంత్రాంగం ఏర్పాటు చేసిన ఎనిమల్ ట్రాకర్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ కాలనీలో కుక్కలు పిల్లలు పెద్దలపై దాడులు చేస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదులు చేసినా కూడా కనీసం స్పందించకపోవడంతో కుక్కల సమస్య కంటిమీద కునుకులేకుండా చేస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు పదే పదే ఫిర్యాదులు చేసినా ఏ ఒక్క రోజు కూడా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఆసరా చేయూత పెన్షన్ ను అందజేసిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం, డిసెంబర్ 28,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ పంచాయతీ లో నూతన గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ ,ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, 9 వ వార్డు సభ్యులు ఎర్ర భాను ప్రసాద్ చేతుల మీదుగా ఆసరా చేయూత పెన్షన్ ఇవడం జరిగింది.ఈ కార్యక్రమం లో బక్కని రాజు,ఆశాపల్లి శంకరయ్య,ప్రేమ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ బాధితులకు అండగా ఉంటా

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితా**



**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** ఆర్ఆర్ఆర్ లో భూమిని కోల్పోతున్న రైతులకు అండగా ఉంటానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో త్రిబుల్ ఆర్ లో భూమిని కోల్పోతున్న రైతులను వారు పరామర్శించారు.రైతులతో మాట్లాడుతూ భూమిని కోల్పోతున్న రైతులందరికీ అండగా ఉంటానని ప్రభుత్వం తరఫున పెద్ద ఎత్తున నష్టపరిహారం చెల్లించే దిశగా పోరాటం చేస్తామని తెలిపారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మీ అందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్,గడ్డమీది తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్,ఉపసర్పంచ్ మంజుల వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు తిరుమణి శేఖర్ గౌడ్,రజిత రమేష్,పావని కృష?య్య,లక్ష్మమ్మ కృష?య్య,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి నాయకులు తిరుపతి,యాదయ్య గౌడ్,జైపాల్ రెడ్డి,శంకరయ్య,రఘురాములు,ధర్మారెడ్డి, మధు,శ్రీరామ్, యాదయ్య,సుధాకర్,నందు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సా పొందుతున్న వ్యక్తులకు ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి డిసెంబరు28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ మరియు సుజాతలు శనివారం ప్రమాదానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సా పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకొని ఆదివారం చికిత్స పొందుతున్న వ్యక్తులను పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.తక్షణ సహాయంగా రూ.10వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.రాజేందర్ నగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ మొయినాబాద్ ఫామ్ హౌస్ లను అకస్మాత్తుగా తనిఖీలు

# న్యూ ఇయర్ వేడుకలను అనుమతులు తప్పనిసరి

**- చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్**

**- మొయినాబాద్ సీ ఐ పవన్ కుమార్ రెడ్డి**



**మొయినాబాద్ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సీ ఐ పవన్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో రాజేందర్ నగర్ జోన్ 03 సీ ఐ, ఎస్ ఐ 07, సివిల్ మరియు ఏఆర్ సిబ్బందితో కలిసి 70 మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్, నాగిరెడ్డి గూడా, సురంగల్, శ్రీరామ్ నగర్, కుత్బుద్దీన్ గూడ, గ్రామాలలో ఉన్న 50 ఫామ్ హౌస్ లో తనిఖీలు చేశారు, నిబంధనలను ఉల్లంఘించి పార్టీ నిర్వాహకులు మరియు ఫామ్ హౌస్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు, గోల్డెన్ మెడోస్ ఫామ్ హౌస్, కుత్బుద్దీన్ గూడ, జా ఫామ్ హౌస్ అజీజ్ నగర్ ,గున్న ఫామ్ హౌస్,కుత్బుద్దీన్ గూడ, ఫామ్ హౌస్ యాజమాన్యులు పార్టీ నిర్వాహకులు తగ్గిన ప్రభుత్వ అనుమతులు తీసుకొని పార్టీలు నిర్వహించుకోవాలి, ఎవరైనా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా లిక్కర్ పార్టీలు లేదా చెట్ట వ్యతిరేకత కార్య కలపాలు, మత్తు పదార్థాలు సేవించడం, గంజాయి, డ్రగ్స్, హుక్కా, బెట్టింగ్, వ్యభిచారం వంటివి నిర్వహిస్తే ఫామ్ హౌస్ లో సీజ్ చేస్తాం, ఫామ్ హౌస్ యజమానులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి, న్యూ ఇయర్ పార్టీని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని హెచ్చరించిన రాజేందర్ నగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, తెలిపారు,

# తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం విరాళం



**మొయినాబాద్ :డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామానికి చెందిన సామ శేఖర్ రెడ్డి తండ్రి దివంగత దయాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని గ్రామానికి విరాళంగా అందజేశారు.ంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజలు వైకుంఠ రథాన్ని ఉచితంగా వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్యపాగ కృష?, ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, మన్నే ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారం రెడ్డి, కృషా?, సైపాల్ రెడ్డి, శేఖర్ యాదవ్, నారాయణ రెడ్డి, శంకర్ యాదవ్, నాగార్జున చారి, అత్తయ్య, కారొబర్ గోపాల్ చారి, గోపాల్, కళ్యాణం జంగా రెడ్డి, సామ వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్ట్‌లు చేస్తే కఠిన చర్యలు పరిగి ఎస్ఐ హెచ్చరిక.

**పరిగి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** సోషల్ మీడియా వేదికల ద్వారా సమాజంలో అశాంతిని కలిగించేలా, ఇతరులను రెచ్చగొట్టే విధంగా పోస్ట్‌లు చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పరిగి సబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో కుల, మత, రాజకీయ పరమైన విద్వేషాలను రేకెత్తించే అంశాలను పోస్ట్ చేసినా లేదా ఫార్వార్డ్ చేసినా వారిని నిందితులుగా పరిగణించి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లు తమ గ్రూపు సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, అభ్యంతరకరమైన మెసేజ్‌లు వస్తే వెంటనే సంబంధిత సభ్యుడిని తొలగించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో చేసే చిన్న పొరపాటు యువత భవిష్యత్తును అంధకారం చేస్తుందని ఎస్ఐ ఆవేదన వ్యక్తం చేశారు. క్రిమినల్ కేసులు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు కావడమే కాకుండా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బం దులు ఎదురవుతాయని, ఇది విదేశీ ప్రయాణాలపై తీవ్ర ప్రభావం చూపుత ుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరి ంచాలని, సమాజ హితం కోరే విధంగా సోషల్ మీడియాను వినియోగిం చుకోవాలని కోరారు. సైబర్ క్రైమ్ విభాగం నిరంతరం సోషల్ మీడియాపై నిఘా ఉంచుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి తక్షణమే అరెస్టు చేస్తామని ఈ సందరరేగా పరిగి ఎస్ఐ హెచ్చరించారు.

# పులిమక్త గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం

- **గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా**
- **నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ఏర్పాటు కు కృషి చేస్తా**
- **గ్రామంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు కృషి చేస్తా**
- **గ్రామంలో పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా**
- **పులిమక్త గ్రామ సర్పంచ్ ఆలూరి జగదీశ్**



**మహేశ్వరం, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి)**పులిమక్త గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం అనిపులిమక్త గ్రామ సర్పంచ్ ఆలూరి జగదీశ్ అన్నారు.మహేశ్వరం మండలం పులి మక్త గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పులి మక్త గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన వెంబడే కొందరి దాతల సహాయంతో వీధిలైట్లు ఏర్పాటు చేశాను అలాగే పులి మక్త గ్రామం నుండి ఆడపడుచులు కానీ వృద్ధులు కానీ వేరే గ్రామాలకు వెళ్లాలంటే. అలాగే స్కూల్ విద్యార్థులు వేరే స్కూల్ కు గాని కాలేజీకి వెళ్లాలన్నా బస్సు సౌకర్యం లేదు అలాగే రోడ్డు బాగాలేదు ఈ సమస్య వెంబడే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా గ్రామానికి బస్సు సౌకర్యం రోడ్డు వేయిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని. గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం పులిమక్త గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ అన్నారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు అలాగే గ్రామపంచాయతీ బిల్డింగ్ పడుకో కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారం చేస్తూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ జగదీష్ అన్నారు.

# చెన్గేష్ పూర్ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ కు ఘన సన్మానం

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ల సన్మాన సభ**

**-సర్పంచ్లను సన్మానించిన ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**-ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి**



**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :-** నూతనంగా బాధితులు చేపట్టిన సర్పంచులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. హైదరాబాదులోని కేఎల్ సి సి కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన సన్మాన సభకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్ది ల్ల శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందరరేగా తాండూరు మండలం చెన్ గేష్ పూర్ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వై ప్రవీణ్ గౌడ్, అల్లాపూర్ గ్రామ సర్పంచ్ వడ్డె చెన్నప్ప, ఖాంజాపూర్ సర్పంచ్ హాజీపూర్ రామ్ రెడ్డి, సంకిరెడ్డిపల్లి సర్పంచ్ చరణ్ సింగ్, అంతారం సర్పంచ్ జంగని లక్ష్మి, పలు గ్రామాలకు చెందిన సర్పంచులను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డిలు సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులకు ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం 15 ఫైనాన్స్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు. గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ధార సింగ్, పలు మండలకు చెందిన సర్పంచులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్సి: ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

**- ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష అవసరం లేదని అసెంబ్లీలో చర్చిస్తాం**

**- పిఆర్ టియు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే**



**పరిగి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో ఉద్యోగ ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్సి అమలు చేస్తామని సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినాయింపు కోసం అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారి నివాసంలో పిఆర్ టియు వికారాబాద్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యా సమస్యల పరిష్కారానికి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, పరిగి నియోజకవర్గంలో పాఠశాలల యందు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం పంపిణీ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య , గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి. రాకేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, ఎస్. వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాస్, గోపాల్, శ్రీశైలం, కుల్కచర్ల కార్యదర్శి, బసవరాజ్, పరిగి దోమ మండల విద్యాధికారులు ఎం గోపాల్, ఈ వెంకట్ బాలనగర్ మండల విద్యాధికారి హరిచంద్ర పరిగి, దోమ, కుల్కచర్ల , పూడూరు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ టియు జిల్లామండల నాయకులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాండూరులో మద్యం గంజాయి, డ్రగ్స్ ను నియంత్రించాలి

## -ప్రజా సంఘాల డిమాండ్



**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణ శివారు ప్రాంతాలలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి మరకద్రవ్యాలను నియంత్రించాల్సిన నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. డ్రగ్స్ కు బానిస అయినా కొందరు వ్యక్తులు చిన్నపాటి తగాదాలతో రెచ్చిపోతున్నారని గుర్తు చేశారు. మరకద్రవ్యాలను అరికట్టడంలో ఎక్సైజ్,పోలీస్ శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని సిఐటియు ప్రజాసంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. శనివారం రోజు సిఐటియు, ఎమ్మార్పీఎస్, ఎం హెచ్ పి ఎస్, మైనార్టీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బుస్సా చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్యలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం, గంజాయి, డ్రగ్స్ రవాణా ను అరికట్టడంలో పూర్తిగ విఫలమయ్యాయని విమర్శించారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన యువత అనేక నేరాలలో బందీలుగా మారుతున్నారని చెప్పారు. ఎక్సైజ్,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాగే నిలయం చేస్తే రానున్న కాలములో అత్యధికంగా యువత డ్రగ్స్ మాఫియాలో చేరడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఎమ్ హెచ్ పి ఎస్ ఇన్చార్జి సాదిక్ నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ మగ్గం పరహాద్,తాండూరు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బలరాం, కార్యదర్శి రవికుమార్,అంబేద్కర్ పూలే సంఘం అధ్యక్షుడు రఘుపతి తదితరులు ఉన్నారు.

# సల్బత్తాపూర్ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## ఎస్సీ కాలనీలో రెండు బోర్లు సాంక్షన్ చేయిస్తా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**బంట్వారం,డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన బుర్నాపూర్ బాలయ్య ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందడంతో ఆదివారం నాడు గ్రామ పెద్దలు ఉద్యోగస్తులు, విద్యావంతులు, యువకులతో కలిసి హైదరాబాదులోని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, పెద్దలు గ్రామంలోని సమస్యలపై, అభివృద్ధి అంశాలపై స్పీకర్ తో చర్చించారు. ముఖ్యంగా గ్రామంలో ప్రధానంగా నీటి సమస్య అండర్ డ్రైనేజ్ అంతర్గత రోడ్లు స్మశాన వాటిక యువత చదువుకోవడానికి గ్రంథాలయం అంబేద్కర్ భవనం వంటి అంశాలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విన్న స్పీకర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ విద్యావంతులు యువకులు, ఏకమై యువకుడిని గెలిపించి యువత సత్తా ఏందో చూపించారని ప్రశంసించారు. యువత తలుచుకుంటే మార్పు సాధ్యమని అన్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యలన్నింటినీ తీర్చే బాధ్యత తీసుకుంటానని గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి గ్రామ సర్పంచి బాలయ్యకు సంపూర? సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో ఎస్సీ కాలనీలో రెండు బోర్లు తక్షణమే వేయించేలా ఏర్పాట్లు చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్నాపూర్ బాలయ్య,గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు, విద్యావంతులు, యువజన సంఘ నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన అగ్గనూర్ సర్పంచ్ పిన మోని మంజుల



**డిసెంబర్ 28 ప్రజా జ్యోతి** మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ పినమోని మంజుల లబ్దిదారులకు ఇందిరమ్మ చీరలను ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతి కి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అగ్గనూర్ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సాయి సుదీష శెట్టి ఎంపిక

## -క్రీడాకారిణి సన్మానించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సరళ రెడ్డి దంపతులు



**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన యువ క్రికెట్ క్రీడాకారిణి శెట్టి సాయి సుదీష? తన క్రీడా నైపుణ్యంతో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, బుయ్యని సరళ రెడ్డి లు పేర్కొన్నారు .ఆదివా ఓరం రోజు స్పీడ్ బౌలర్గా తన ఆట తీరుతో జాతీయ స్థాయికి ఎదిగిన సాయి సుదీష? ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఎంతో కఠోరమైన సాధన, క్రమశిక్షణతో ముందుకెళితేనే ఇంతటి స్థాయికి రాగలరని చెప్పారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడ తాండూరు పేరును జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వినిపించేలా విజయాలను అందుకోవాలని అన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావడం కోసం మా సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

# ఘనంగా నూతన సర్పంచుల సన్మాన సభ



## -సర్పంచ్లను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

## -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :-** హైదరాబాద్ లోని కే ఎల్ సి సి కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఇట్టి సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతనంగా విజయం సాధించిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియాజేశారు.ముఖ్యంగా గ్రామాలలో వీధిలైట్లు, శానిటేషన్,గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ,అదేవిధంగా సర్పంచులు వారి బాధ్యతలను అమలు చేసే దిశగా అడుగులు వేయాలని.మీ ఆలోచనలు, సేవభావంను బట్టి ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ కూడ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో ఓటమి పాలైన కార్యకర్తలకు మరోసారి అవకాశం కాలిపిస్తుందని భరోసా ఇచ్చారు.తాండూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు.జిల్లాలోనే అత్యధికంగా తాండూర్ నుంచి 25 స్థానలు ఏకగ్రీవం అవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు.గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాద్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ నెరవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు.గత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదని చెప్పారు.గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం జరిగిందన్నారు.గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల చేయబోతుందన్నారు.సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా అమలు చేసేటట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోవలన్నారు. మీపనితనంతో నే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ధారసింగ్,రంగా రెడ్డి జిల్లా పార్టీ చల్లా నరసింహారెడ్డి , కార్పొరేషన్ చైర్మన్లు,మండల పార్టీ అధ్యక్షులు,నూతన సర్పంచులు పటేల్ విజయ్ కుమార్, వై ప్రవీణ్ గౌడ్, హాజీపూర్ రామ్ రెడ్డి, చరణ్ సింగ్, పలువురు నాయకులు పలువురు పాల్గొన్నారు..



